# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 77 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 16-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను


తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


## స్థానిక సమరంపై సర్కార్ కసరత్తు

జులై లేదా ఆగస్టులో?





### మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ..తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు

- నేడు మంత్రులతో సీఎం ప్రత్యేక సమావేశం
- రెండు దశల్లోనే పూర్తిచేసే యోచన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కష్టమే
- పార్టీగా ఆ సంఖ్యలో బీసీ అభ్యర్థులను నిలిపే యోచనలో కాంగ్రెస్
- బీజేపీ కోర్టులోకి రిజర్వేషన్ బంతి

హైదరాబాద్-జూన్ 15 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

స్థానిక సంస్థల పోరుకు కాంగ్రెస్ సర్కారు సన్నద్ధమవుతున్నది. జులై చివర్లోగానీ, ఆగస్టు మొదట్లోగానీ నోటిఫికేషన్ వెలువడే అవకాశాలున్నట్టు ప్రభుత్వ వర్గాల నుంచి లీకులు బయటకు వస్తున్నాయి. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. -మిగతా 2 లో

## వారంలో రైతుభరోసా



- ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమం
- రైతుల హామీల అమల్లో ప్రభుత్వం చిత్తశుద్ధి
- 18 నెలల్లోనే రూ. 21 వేలకోట్ల రుణమాఫీ
- ఏరువాక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచిజూన్ 15 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వారంలోగా రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు అన్నంపెట్టే రైతన్నలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆదివారం ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోడెద్ల అరక దున్ని రైతులతో కలిసి విత్తనాలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తాను అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక సాగు కార్యక్రమంలో అరక పట్టి, దుక్కిదున్ని, రైతులతో కలిసి విత్తనాలు నాటడం -మిగతా 2 లో



## సైప్రస్‌లో మోడీ

### మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానికి ఘనస్వాగతం

నికోసియా

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆదివారం ద్వీప దేశమైన సైప్రస్‌కు చేరుకున్నారు. దేశాధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆయనకు స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. 23 ఏండ్ల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇందులో భాగంగా క్రిస్టోడౌలైడ్స్‌తో మోడీ సమావేశం కానున్నారు. వాణిజ్యం, సాంకేతికత, రక్షణ, పునరుత్పాదక ఇంధనం, కౌంటర్ టెర్రరిజం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా చర్చలు జరపనున్నారు -మిగతా 2 లో



## మీ 'స్కిల్'కు సహకరిస్తాం

- సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయండి
- సీఎం రేవంత్‌రెడ్డితో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి భేటీ

హైదరాబాద్ జూన్ 15 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రాష్ట్రంలో ఏర్పాటుచేసిన స్కిల్ యూనివర్సిటీకి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని కేంద్ర పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. ఆదివారంనాడాయన జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి -మిగతా 2 లో




## అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరు

- సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్‌టిసి తొలి మహిళా డ్రైవర్ సరితను అభినందించిన సీఎం

యాదాద్రి,జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆర్‌టిసిలో తొలి మహిళా డ్రైవర్‌గా చేరిన వాంకుడోతు సరిత, అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని నిరూపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసిన సరితకు ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా అభినందించారు. ప్రస్తుతం ఆర్‌టిసి బస్సులకు మహిళలనే యజమానులుగా చేస్తున్న సందర్భంలో, మహిళా డ్రైవర్ నియామకం ఒక కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. మహిళలు విద్య, విజ్ఞానం, వృత్తి, వ్యాపారం, క్రీడలు, సైన్యం వంటి అన్ని -మిగతా 2 లో

## రూల్స్ పాటించని ఖాకీలు..

### పోలీసుల వాహనాలపై రూ. 1.36 కోట్లు చలానాలు

- పోలీసు వాహనాలపై 17,391 పెండింగ్ చలనాలు
- వీటి జరిమాన మొత్తం 68 లక్షలు
- 210బి ప్రకారం ఈ చట్టాన్ని అమలు చేసే ఏ అధికారికి సంబంధించిన వాహనమైనా ఉల్లంఘనకు పాల్పడితే సాధారణ జరిమానకు రెట్టింపు కట్టాలి
- ఆ కోణంలో లెక్కిస్తే పోలీసు శాఖకు 1.36 కోట్ల వరకు జరిమానా తప్పదు
- సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించిన నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక "సబ్ ఎడిటర్ అలేటి నవీన్"
- నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక ప్రత్యేక కథనం పై ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటుంది..?

హైదరాబాద్,జూన్ 15 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రూల్స్ పెట్టేది సామాన్యుల కోసం మా కోసం కాదు అన్నట్లుంది నగరంలో పోలీసుల తీరు. సామాన్యులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించి వాటిని పాటించేలా చూడడమే కాక ఉల్లంఘిస్తే భారీ మొత్తం చలాన్లు విధించే పోలీసులు తమ విషయానికి వచ్చేసరికి ఆ రూల్స్ మాకు వర్తించవు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వాహనాలకు సంబంధించి ఏ చిన్న డాక్యుమెంట్ లేకపోయినా ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన భారీగా జరిమాన విధించే అధికారులు తాము మాత్రం వాటికి మినహాయింపు అంటున్నారు. హైదరాబాద్ లో పోలీసుల తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. సామాన్యులకు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తున్న పోలీసులు తమ వాహనాలపై మాత్రం రూల్స్ పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పోలీసు వాహనాలపై ఏకంగా కోటి రూపాయలకు పైగా చలాన్లు పెండింగ్ లో ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక "సబ్ ఎడిటర్ అలేటి నవీన్" ఈ విషయం వెలుగులోకి తీసుకు రావడంతో దుమారం రేగుతోంది. పోలీసు వాహనాలపై -మిగతా 2 లో



# స్థానిక సమరంపై సర్కారు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా జులై వ్యవసాయ పనుల సీజన్. రైతులంతా ఆ పనుల్లో బిజీగా ఉంటారు కాబట్టి ఒకటెండ్రు నెలలు సాగదీస్తే ఎలా ఉంటుందనే చర్చను కూడా కాంగ్రెస్‌లోని కొందరు లేవనెత్తుతున్నారు. అయినా, ముందుకే వెళ్లాలని సీఎం సహా పలువురు కీలక మంత్రులు అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అందులో ప్రధానంగా స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, ఇతర సంక్షేమ పథకాలపైనా చర్చించే అవకాశముంది. అయితే, ప్రధానంగా స్థానిక పోరుపైనే చర్చ నడిచే సూచనలున్నాయి. ప్రభుత్వ నిర్ణయం తర్వాత కొద్ది రోజుల్లోనే ఎన్నికల సంఘం నుంచి నోటిఫికేషన్ వెలువడే అవకాశాలున్నాయి. గతంలో సాధారణంగా మూడు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేవారు. కానీ, ఈసారి మాత్రం రెండు విడతల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించ బోతున్నట్టు తెలుస్తోంది. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలోనూ తొలుత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించారు. అదే పద్ధతిని ఈసారి అమలు చేసేలా కాంగ్రెస్ సర్కారు కసరత్తు చేస్తున్నది. మొదట ఈ ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి మేలు జరుగుతుందని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నది. అందులో భాగంగానే ప్రజల మూడ్‌ను పసిగట్టేందుకు మంత్రులు కూడా అక్కడక్కడా స్థానిక పోరుపై ప్రస్తావిస్తున్నారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే నాటికి రైతు భరోసా నిధులను విడుదల చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కారు ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న పనులను ప్రజలకు విడమర్చి చెప్పేందుకు ప్రజల్లోనే ఎమ్మెల్యేలు, మంత్రులుం టున్నారు. మంత్రులు కూడా తమ ప్రోగ్రెస్ రిపోర్టులను విడుదల చేస్తున్నారు.

42 శాతం చట్టబద్ధంగా కష్టమే..పార్టీగా ఇచ్చేందుకు మొగ్గ

అయితే, బీసీలకు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కష్టమేననే అభిప్రాయానికి రాష్ట్ర సర్కారు వచ్చినట్టు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం కోర్టులోకి బంతి విసిరింది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణనను కూడా చేస్తామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే అది చట్టరూపం దాల్చాల్సిందే. ఇప్పట్లో అది సాధ్యమయ్యేటట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ జిల్లాల ప్రాతిపదికన 42 శాతం మంది బీసీ అభ్యర్థులకు జెడ్పీటీసీ, ఎంపీటీల స్థానాలను ఇవ్వాలని భావిస్తున్నది. అదే సమయంలో బీజేపీ వల్లనే స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వలేకపోయామనే వాణిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ఆలోచనలో రాష్ట్ర సర్కారు ఉంది.

**కేంద్రం నుంచి నిధులు ఆగటంతోనే..**

ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక ప్రజాప్రతినిధులు లేరు. ఇటు పట్టణాల్లోనూ, అటు పల్లెలోనూ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. పాలకమండళ్లు లేవనే సాకుతో 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం ఆపేసింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచీ కూడా సరిగా నిధులు అందని పరిస్థితి. దీంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు తమ చేతుల్లోంచి డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో పాలన పడకేసింది. మరోవైపు బీఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలు క్రమం తప్పకుండా నిర్వహించారనే పేరుంది. ఈ విషయంపై ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శల దాడిని ఎక్కుపెట్టాయి. ఇది ఇంకా సాగదీస్తే బాగుండదనే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉంది.

# మీ 'స్కిల్'కు సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని కేంద్రమంత్రికి వివరించారు. నిరుద్యోగులకు ప్రయివేటురంగంలో ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ దోహదపడుతుందని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా వివిధ ప్రయివేటు సంస్థలు ప్రమోట్ చేస్తున్న శిక్షణా తరగతులు, కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఇది ఉపయోగంగా ఉంటుందనీ, ఐటీఐలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేసి, దాన్ని ఐటీఐలకు అనుసంధానిస్తామని చెప్పారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్టు ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలనీ, దీనికోసం ప్రత్యేక కమిటీ నియమించాలని చెప్పారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్‌రంజన్, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్దన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. సోమవారం జరగ నున్న కౌశల్‌మందన్ కార్యక్రమంలో హాజరయ్యేందుకు కేంద్రమంత్రి జయంత్ చౌదరి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీఎంను కలిశారు

# రూల్స్ పాటించని ఖాకీలు..

(మొదటి పేజీ తరువాయి)




జారీ అయిన ఈ చలాన్లలో ఇప్పటికీ 17,391 పెండింగ్ లో ఉన్నాయి. వీటి జరిమాన మొత్తం 68 లక్షలని లెక్క తేలింది. మోటార్ వాహనాల చట్టంలోని సెక్షన్ 210బి ప్రకారం ఈ చట్టాన్ని అమలు చేసే ఏ అధికారికి సంబంధించిన వాహనమైనా ఉల్లంఘనకు పాల్పడితే సాధారణ జరిమానకు రెట్టింపు విధించే అవకాశం ఉంది. ఆ కోణంలో లెక్కిస్తే పోలీసు శాఖకు 1.36 కోట్ల వరకు జరిమానా తప్పదని అర్థమవుతుంది. నగరంలోని రహదారులపై ఉల్లంఘనలకు పాల్పడిన వాహనాలను పోలీసు విభాగం ఈ చలాన్ల రూపంలోనే జరిమానా విధిస్తుంది. చౌరస్థాలతో పాటు ఇతర కీలక ప్రాంతాల్లో ఉన్న కెమెరాలు క్షేత్ర స్థాయిలో ఉండే పోలీసులు ఆ ఉల్లంఘనలకు ఫోటోలు తీస్తారు. సాధారణంగా క్షేత్ర స్థాయి సిబ్బంది తమ విభాగానికి చెందిన వాహనాలు చేసే ఉల్లంఘనల పట్ల చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారు. అవి కంటపడినప్పటికీ ఫోటోలు తీయరు. అయితే ఓవర్ స్పీడింగ్ వంటి ఉల్లంఘనల్ని ఆటోమేటెడ్ కెమెరాలు గుర్తించి ఫోటోలు తీస్తాయి. దీంతో పోలీసు వాహనాల పైన ఈ చలాన్లు జారీ అవుతున్నాయి. ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని సర్వర్ కు ఆర్టిఏ డేటాబేస్ అనుసంధానించి ఉంటుంది. దీని ఆధారంగా ఆయా వాహన చోధకుల రిజిస్టర్ చిరునామాలకు ఈ చలాన్లు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు మెసేజ్లు వెళ్తాయి. అయితే పోలీస విభాగానికి సంబంధించిన వాహనాలు అన్ని డైరెక్టర్ జర్నల్ ఆఫ్ పోలీస్ పేరుతోనే రిజిస్టర్ అయి ఉంటాయి. దీంతో ఈ చలాన్లు కూడా ఆ పేరుతోనే జారీ అవుతాయి. ఆ వాహనం ఎవరు వినియోగిస్తున్నారో వారు చిరునామాలు రికార్డులో ఉండవు. ఈ కారణంగాను పోలీసు వాహనాలపై జారీ అయిన ఈ చలాన్లలో అత్యధికంగా పెండింగ్ లో ఉండిపోతున్నట్లు తెలుస్తుంది. పోలీసు వాహనాలపై జారీ అయిన ఈ చలాన్లను అన్ని రకాలైన ఉల్లంఘనలకు సంబంధించి ఉన్నాయని తెలుస్తుంది. ఓవర్ స్పీడింగ్, రాంగ్ పార్కింగ్ తదితర ఉల్లంఘనలపై జారీ అయినవి ఎక్కువగా ఉన్నాయి. కొన్ని వాహనాలపై గరిష్టంగా 15 చలాన్లు పెండింగ్ లో ఉండగా వీటిలో కొన్ని 2017 నాటివి కావడం గమనార్హం. అత్యంత ప్రముఖుల వాహనాలకు పైలటింగ్ ఎస్కార్డ్ చేస్తున్న ఆయా కాన్వైలను అనుసరిస్తున్న పోలీసు వాహనాలు పరిమితికి మించిన వేగంతోనే ప్రయాణించాల్సి వస్తుంది. ఈ కారణంగాను కొన్నింటిపై ఈ చలాన్లు జారీ అవుతున్నాయి. కాగా గత ఏడాది ట్రాఫిక్ విభాగం అధికారులు మొత్తం 56.3 లక్షలు ఈ చలాన్లు జారీ చేశారు. వీటిలో 46.6 6 చలాన్లు చలాన్లకు సంబంధించిన జరినామాను జరిమానాను వాహనదారులు చెల్లించారు.

## ఢిల్లీలో కూలిన 100 అడుగుల మొబైల్ టవర్

న్యూఢిల్లీ, -జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం ధాటికి దక్షిణ ఢిల్లీలో 100 అడుగుల ఎత్తున్న ఓ మొబైల్ టవర్ కుప్పకూలింది. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో సఫ్దార్‌జంగ్ ఎన్‌క్లేవ్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాద ఘటనలో ఎవ్వరూ గాయపడలేదని స్థానిక పోలీసులు తెలిపారు.ఆప్ మాజీ ఎమ్మెల్యే సోమ్‌నాథ్ భారతి ఘటనాస్థలానికి చేరుకొని స్థానికులతో మాట్లాడారు. 'స్థానికులు, నేను వ్యతిరేకించినా ఇక్కడ మొబైల్ టవర్‌ను ఏర్పాటుచేశారు. ఈరోజు అది కుప్పకూలింది. ఒకవేళ ఇది పగటి సమయంలో



జరిగివున్నా, బీ2 భవనంపైన పడివున్నా పరిస్థితి ఏంటి? ఇలాంటి నిర్లక్ష్య వైఖరి నేరం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వారంలో రైతుభరోసా

(మొదటి పేజీ తరువాయి)

సంతోషాన్నిచ్చిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ కార్యక్రమా లు అమలు చేస్తూ రైతును రాజు చేయాలనేదే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితి బాగోలేకపోయినా ప్రభుత్వం రైతులను ప్రోత్సాహిస్తోంద న్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో రైతులకు రూ.17000 కోట్ల రుణమాఫీ చేస్తే, తమ ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.21000 కోట్లు మాఫీ చేసిందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గత ప్రభుత్వం వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి అర్ధాంతరంగా వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తామన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికీ పెట్టుబడి కోసం రూ.12 వేలు ఇస్తామన్నారు. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చామని, వారంలోగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. కాళేశ్వరం కూలినా కూడా దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ వెన్నపూసల సీతారాములు, సీడీసీ చైర్మెన్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# సైప్రస్‌లో మోడీ

(మొదటి పేజీ తరువాయి)



. మూడు దేశాల పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని మోడీ ఓ ట్వీట్ చేస్తూ.. మధ్యధరా, ఈయూ ప్రాంతంలో సైప్రస్‌ను విలువైన భాగస్వామిగా పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సాంస్కృతికం వంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్- ఇరాన్ పరస్పర దాడుల కారణంగా పశ్చిమాసియాలో గగనతల ఆంక్షల నేపథ్యంలో ప్రధాని మోడీ విమానం అరేబియా సముద్రం, ఆఫ్రికా గగనతలం మీదుగా సైప్రస్‌కు చేరుకున్నట్టు సమాచారం. సైప్రస్ నుంచి ప్రధాని మోడీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్‌లో జరగనున్న జీ-7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొనడం వరుసగా ఆరో సారి. ఇందులో భాగంగా జీ-7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ-7 దేశాల్లోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జా తీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలపై చర్చలు జరపను న్నారు. తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోడీ ఐరోపాలోని క్రొయేషి యాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరు

(మొదటి పేజీ తరువాయి)




రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని చెప్పారు. గృహ బాధ్యతలు, సమాజ నిర్మాణంలోనూ మహిళల పాత్ర అపూర్వమైనదిగా ముఖ్యమంత్రి కొనియాడారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ, అడ్డంకులను అధిగమించి మహిళలు విజయాల బాటలో ముందుకెళ్తున్నారని, సరిత అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకం ద్వారా రాష్ట్రంలో స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు ప్రారంభించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కోటి మందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధన కోసం ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

**- మహిళా సాధికారత దిశగా తెలంగాణ ఆర్టిసి**

**- మంత్రి పొన్నం**

తెలంగాణ ఆర్‌టిసిలో తొలి మహిళా డ్రైవర్ గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండా కు చెందిన వి. సరిత మిర్యాలగూడ డిపోలో జెబిఎం సంస్థ నుండి ఆర్‌టిసి ఎలక్ట్రిక్ బస్సు మహిళా డ్రైవర్ గా విధుల్లో చేరారు. సరిత హైదరాబాద్ టూ మిర్యాలగూడ బస్సు ను నడుపుతున్నారు. గతంలో ఢిల్లీ రవాణా సంస్థలో 10 సంవత్సరాలు ఆమె డ్రైవర్ గా విధులు నిర్వహించారు. కుటుంబ పరిస్థితుల దృష్టా తనకు స్వస్థలం లో డ్రైవర్ గా అవకాశం ఇవ్వాలని ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్‌టిసి అధికారులతో జెబిఎం సంస్థ ప్రతినిధులతో మాట్లాడి తెలంగాణ ఆర్‌టిసి మిర్యాలగూడ డిపో నుండి నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహిళా డ్రైవర్ సరిత ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రత్యేక పథకాలు ,తాజాగా ఆర్‌టిసిలో మహిళా డ్రైవర్ గా అవకాశం ఇవ్వడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి ఆకాంక్షించారు.


## 2025 జూన్ 16, సోమవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
సప్తమి: జూన్ 15, రాత్రి 11:49 - జూన్ 16, రాత్రి 12:46
అష్టమి: జూన్ 16, రాత్రి 12:46 - జూన్ 17, రాత్రి 1:46
నక్షత్రం
అభిజిత్: జూన్ 15 మధ్యాహ్నం 1:55 -జూన్ 16 రాత్రి 2:30
స్వాతి (మార్గశిర): జూన్ 16 రాత్రి 2:30 - జూన్ 17 మధ్యాహ్నం 4:10
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:47
సూర్యాస్తమయం: సాయంత్రం 6:48
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 3:25 (16 జూన్)
చంద్రాస్తమయం: రాత్రి 4:20 (17 జూన్)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:09 AM - 4:57AM
అభిజిత్ ముహూర్తం: 11:51AM - 12:43 ్రావీ
అమృతకాలం: 6:45 PM - 8:25PM
అశుభ సమయాలు
రాహుకాలం: 5:10 PM - 6:48 PM
యమగండం: 10:42 AM - 12:19PM
గులిక కాలం: 1:58 PM - 3:36PM
దుర్ముహూర్తం: 12:24 PM - 1:16 PM 3:07 PM - 3:59 PM
వర్జ్యం: 6:45 PM - 8:25 PM

# రాజ్‌కోట్‌లో విజయ్ రూపానీ అంత్యక్రియలు..

## గుజరాత్ వ్యాప్తంగా సంతాప దినం..!



**అహ్మదాబాద్ జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అంత్యక్రియలు సోమవారం జరుగనున్నాయి. రాజ్‌కోట్‌లో ఆయన పార్థీవ దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. దాంతో, గుజరాత్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఆయనకు నివాళులు అర్పించనుంది. అంతేకాదు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సంతాప దినం పాటిస్తామని తెలిపింది సర్కార్. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అవనతం చేస్తామని, ఆ రోజు ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టబోమని ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జూన్ 12న జరిగిన ఎయిరిడియా బోయింగ్ ఏ1 171 డ్రీమ్ లైనర్ ప్రమాదంలో విజయ్ రూపానీ కన్నుమూశారు. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనలో విమానంలోని 241 మంది అసువులు బాశారు. ప్రమాద స్థలి నుంచి మృత దేహాల్ని సేకరించిన ఫోరెన్సిక్ బృందం ఆదివారం డీఎన్ఏ పరీక్షలు జరిపింది. రూపానీ డీఎన్ఏ మ్యాచ్ కావడంతో ఆయన కుటుంబసభ్యులుకు మృతదేహాన్ని అప్పగించారు. మరో 86 మందిని కూడా గుర్తించినట్టు గుజరాత్ హెూం మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. బీజేపీకి చెందిన విజయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకూ గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు.

# ఆపదలో ఆపద్బాంధవుడు

## వెల్దండలో విశ్వాస నిధిగా ఎదుగుతున్న నేత మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విషమ పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకుండా, పార్టీ పట్ల అపారమైన విధేయతతో ప్రజల కోసం పాటుపడే నేతగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట వెంకటయ్య గౌడ్ పేరు ప్రజల నోళ్లలో నానుతోంది. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఈ బీసీ వర్గానికి చెందిన నాయకుడు, యువ వయసులోనే రాజకీయంగా చొరవ చూపుతూ కాంగ్రెస్ పార్టీకి తనను అంకితం చేసుకున్నారు. ఓటు హక్కు వచ్చిన మొదటి దశ నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ జెండాను కంటే పెద్దదిగా ఏది లేకుండా నిబద్ధతతో కొనసాగుతున్న వెంకటయ్య గౌడ్, రోజువారీ కార్యకలాపాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్‌గా సేవలందిస్తూ, మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు అధికార, అధికారులు, ప్రజల మధ్య వంతెనగా వ్యవహరిస్తున్నారు. వెల్దండలో ఆయనను చూడని ప్రజలుండరంటే అతిశయోక్తి కాదు. ప్రతి రోజు ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలు చూపించడమే ఆయన విధిగా భావిస్తున్నారు. ఎవరైనా సాయం కోరితే, మద్దతుగా నిలిచే నిస్వార్థత ఆయన నాయకత్వంలో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే మండలంలోని ప్రతి వర్గం నుంచి ఆయనకు మద్దతు వెల్లువెత్తుతోంది. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ ప్రాథమిక సూత్రాలకు నిబద్ధంగా పనిచేస్తూ, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ప్రసిద్ధి పొందారు. ఆయన మార్గదర్శకత్వంలో ప్రాంతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయగలిగారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయడంలో వెంకటయ్య గౌడ్ ముందుంటారు. ఇప్పుడు వెల్దండ ప్రజలు ఆయనను సర్పంచిగా చూడాలన్న కోరికతో ఉన్నారు. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే శక్తి వెంకటయ్య గౌడ్‌కి ఉందని నమ్ముతున్నారు. సుదీర్ఘకాలంగా క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న నేతగా, రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచి గ్రామ అభివృద్ధికి నాంది పలకాలని ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా పేరుగాంచిన మట్ట వెంకటయ్య గౌడ్ త్వరలో వెల్దండ పాలనలో కీలక భూమిక పోషించనున్నారని మండల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయయాత్ర - సేవ, సుపరిపాలన, సంక్షేమమే లక్ష్యం

**కరీంనగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ మోడీ ప్రభుత్వం దేశ దిశా దశను మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ అన్నారు. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల విజయయాత్ర కొనసాగుతుందని తెలిపారు. బీజేపీ పిలుపుమేరకు “11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సాకారం” పేరిట గన్నేరువరం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ సత్తా ఏంటో ప్రపంచానికి ప్రధాని మోదీ చూపించారని పేర్కొన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అన్నదాతలకు అండగా, నారీశక్తికి పట్టం కట్టి, యువశక్తికి పగ్గాలు ఇచ్చి, రక్షణ రంగంలో మేటిగా, అంతరిక్షంలో



ఆధిపత్యం, విద్యా వ్యవస్థలో సంస్కరణలు, చారిత్రక నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ప్రధాని మోదీ దేనని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని, బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకే ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని, మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



**దేవరకొండ, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరకొండలోని వీర వృద్ధాశ్రమం వేదికగా ఆదివారం నిర్వహించిన ఈ వేడుకలో అధ్యక్షుడు ఎన్వీటీ, కొంగరి మధు, ఫోటోగ్రాఫర్ నరేష్, సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు ఫ్రూట్స్, బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ తండ్రి ప్రేమ అమోఘమైనది, దానికి విలువ కట్టలేమని పేర్కొన్నారు. ప్రతి తండ్రి తన పిల్లలకు ఉత్తమమైనదే అందించాలని తపనపడుతుంటాడని, సమాజం ఏ స్థాయిలో ఉన్నా తండ్రి పిల్లల అనుబంధం ఎప్పటికీ మారదని తెలిపారు. ఆయన మాటల మధ్యలో ఓ వృద్ధుడు ఆయన్ను గుర్తించి బిడ్డా ఎన్వీటీ బాగున్నావా, నేను నీకు గుర్తున్నానా అని ప్రశ్నించగా, ఆయన పేరు చెప్పడంతో వృద్ధుడు కంటి నిండా నీళ్లు తెచ్చుకున్నారు. ఎన్వీటీ ఆయన్ను హత్తుకుని ఓదార్చగా అక్కడ ఉన్న వృద్ధులంతా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో వీర వృద్ధాశ్రమ నిర్వాహకులు రుత్విక్, షీలా, మణి, కీర్తి, వీరబాబు, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, వితిన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ





**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో దేశ అభివృద్ధికి, సంక్షేమానికి తుదిరూపం ఇచ్చిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి బిజెపి మానకొండూర్ శాసనసభ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మాజీ మేయర్ డి. శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు వరాల జ్యోతి, ప్రోగ్రాం కన్వీనర్ బొడ్ల శ్రీరాములు, కమటం తిరుపతి, పర్యావరణ కన్వీనర్ దేవిశెట్టి నవీన్ కుమార్, వంగల పవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లాస్థాయి నేతలు, ప్రజాప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు ఉద్వేగంతో పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి వేదిక సభలో ముఖ్య అతిథి మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందిన విధానం, అమలైన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సౌకర్యాలు గురించి వివరించారు. ఆటల్ భీమ్ యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్, భారత మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటిన నేతలు కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా మార్చేందుకు పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా నాయకులు మొక్కలు నాటారు. మోడీ స్వచ్ఛ భారత్, హరిత భారత్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటడం జరిగింది.

# నీట్లో మెరిసిన విద్యార్థి



**కడ్తాల్, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న ఫార్చ్యూన్ బటర్ఫ్లై స్కూల్ విద్యార్థి అఖిల్ , 5853, ర్యాంకు సాధించి సత్తా చాటారు. ఆదివారం పాఠశాల వ్యవస్థాపకులు శేషగిరిరావు విద్యార్థి అఖిల్, తల్లిదండ్రులు బన్సీలాల్, బుజ్జి పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని ఇలాంటి ర్యాంకులు విద్యార్థులు సాధించి మన పాఠశాలకు మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సహా వ్యవస్థాపకులు రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవ్ నాంపల్లి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 40వ అధ్యక్షునిగా కె. గోపర్ధన్ రెడ్డి, నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం**



కడ్తాల్,జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) నేడు 16న లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు లయన్స్ క్లబ్ వీఆర్వో పాషా తెలిపారు. ఎమ్ ఆర్ జీ ఫంక్షన్ హాల్, మైసిగండి అవరణలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సాయంత్రం ఐదు గంటలకు చేస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ 40వ అధ్యక్షునిగా 2025 26 సంవత్సరానికి గాను కె. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శిగా జి. శ్రీను, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి పిఆర్ గా పాష, మిగతా కార్యవర్గం సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వారు తెలిపారు.

# భరద్వాజ్ ను సన్మానించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో 905 వ ర్యాంక్ సాధించిన భరద్వాజ్**





షాద్ నగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఇటీవల విడుదల అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాలలో షాద్ నగర్ పట్టణానికి చెందిన పరిగి నాగమణి మనోహర్ దంపతుల కుమారుడు భరద్వాజ్ సివిల్స్ లో 905 ర్యాంక్ సాధించిన సందర్భంగా షాద్ నగర్ లోని డ్రీమ్ ల్యాండ్ కాలనీలో వారి నివాసనికి వెళ్లి భరద్వాజ్ ని అభినంధించి శాలువా తో సన్మానించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. కష్టపడి ర్యాంకు సాధించి వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చిన భరద్వాజ్ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి వెళ్లి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కానుగు అనంతయ్య, నందకిషోర్, దినేష్ సాగర్, అన్మారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప**



యాచారం, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్) యాచారం మండల రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాన కాలంకు సంబందించిన రైతు భరోసా మార్గదర్శకాలు వెలువడ్డాయని 2025 తేదీ 5 నుండి ఆన్ లైన్ లోనమోదు చేస్తున్నారని తెలిపారు.రైతులందరు వాన కాలం పంటకు పంట పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసా కు అర్హులని అన్నారు. గతంలో రైతు భరోసా కు ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారాన్ని నింపి రైతు బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కలిపి యాచారం మండల విస్తరణ అధికారికి అందించాలని అన్నారు ఈ నెల 20 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.నక్కర్త, మేడిపల్లి, మల్కిజ్ గూడ, నానక్ నగర్ గ్రామాల రైతులు లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# అనాధ విద్యార్థులకు ఆపద్బాంధవుడు ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తలకొండపల్లి మండల పరిధిలోని తాళ్లగుట్ట తండాకు చెందిన విద్యార్థిని చిట్టి చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తోంది. గత సంవత్సరం నుంచి రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి చదివిన చిట్టి, ఈ ఏడాది ఏడవ తరగతి చదువుటకు ట్రస్టు ద్వారా లెటర్ పొందింది. తల్లిదండ్రులు లేని చిట్టి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆమనగల్ ప్రజ్ఞా స్కూల్లో విద్యను కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థుల కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా లలిత పబ్లిక్ పాఠశాల2007-08 పదవ తరగతిపూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనపర్తి,జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్ ): 2007-2008 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం వనపర్తి లోని తరుణి బంకేట్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు లలిత పబ్లిక్ పాఠశాల కరెస్పాండెంట్ & ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ని వారికి విద్య బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు శివరాజు ,దనుంజయ్, భీష్మాచారి, నరేష్, వరలక్ష్మి, రవి,శ్రీనివాసులు,రాజు,హరికృష్ణ లాను ఘనంగా సన్మానించి పాఠశాలతో ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి వ్యక్తి జీవితాన్ని తీర్చి దిద్దడంలో గురువు పాత్ర వెలకట్టలేనిదని అలాంటి గురువుల మార్గనిర్దేశంతో తామంతా వివిధ స్థాయిల్లో విలువలతో కూడిన జీవితాలను గడుపుతున్నామని ఎప్పటికీ విధ్యనేర్పిన గురువులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ గురువుల ఔన్నత్యాన్ని కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గుర్తుంచుకొని ఘనంగా సన్మానించదామనేది గురువుకు దక్కిన గౌరవమని తమ విద్యార్థులందరూ వారు ఎంచుకున్న రంగాల్లో విలువలతో కూడిన విజయాలను పొందాలని సమాజానికి సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. అదేవిధంగా లలిత పబ్లిక్ స్కూల్ అనేది వటవృక్షం లాగా ఎందరికో ఆశ్రయం ఇచ్చి ఉద్యోగ ఉపాధి కల్పించడం వల్లనే తమలో చాలా మందిమి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కాలేజీల్లో అధ్యాపకులుగా మంచి జీవితాలను పొందామని దానికి కారకులైన రామకృష్ణారెడ్డి కి రుణపడి ఉంటామని అన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ & ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థ 25ఏళ్లుగా నిష్ణాతులైన విలువలతో కూడిన ఉపాధ్యాయులతో బోధన అందించడం వల్లనే ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రస్తుతం రాణిస్తున్నారని అందుకు కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిస్తూ పెదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ఫీజుతో అందించాలనే లక్ష్యంతో పాఠశాలను నడిపామని అందుకు సహకరించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల వల్లనే సాధ్యమైందని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని వారు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సూచించడం జరిగింది.

# గోదావరిఖనిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన





గోదావరిఖని, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం గోదావరిఖనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి నాగయ్య వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మంత్రికి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# దుండిగల్ మున్సిపాలిటీ కార్యశాలలో ఈటల రాజేందర్ పాల్గొనడం



దుండిగల్, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ కార్యశాలలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# శిథిలావస్థలో ఉన్న వడ్డెర సంఘం సమాధులను మరమ్మత్తులకు ఆర్థిక సహాయం అందజేసిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్





ఇబ్రహంపట్నం , జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) యాచారం మండలం మాల్ గ్రామంలో ఉన్న వైకుంఠధామం లో చెట్లను తొలగించే క్రమంలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న వడ్డెర సంఘం సమాధులను కొత్తగా నిర్మించుకొనుటకు వడ్డెర కులస్తులకు సంఘం సభ్యులకు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజా జాంగిర్ యాచారం మండలం విహెచ్పిఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వరయ్య పల్లపు విజయ్ గొల్లపల్లి భాస్కర్ గౌడ్ దేరంగుల గండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శ



గోదావరిఖని, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) గోదావరిఖని పట్టణానికి చెందిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మిత్రుడు యదా వెంకటరమణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాపై సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆగ్రహం

**కరీంనగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆదివారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమి ప్రైవేట్ విద్యాసంస్థ చేత కబ్జా చేయబడిందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల పలుకుబడి, ప్రభుత్వ అధికారుల అండదండలతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థ ఆక్రమించిందని, అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టి విద్యాసంస్థలను నడుపుతున్నారని తెలిపారు. 2012లో అప్పటి తహసీల్దార్ 574 సర్వే నెంబర్‌లోని 13 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులకు లేఖ రాశారని, కానీ ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం తన పలుకుబడితో అధికారులతో కుమ్మక్కై 574 సర్వే నెంబర్‌ను 8 బై నెంబర్లుగా ఖాతాలుగా మార్చుకొని కబ్జా చేశారని ఆరోపించారు. ఇస్రో శాటిలైట్ మ్యాప్ ద్వారా పరిశీలించగా 574/2లో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన కార్యాలయం ఉన్నట్లు కనిపిస్తుందని, మిగతా సర్వే నెంబర్ల ఖాతాలో జ్యోతిష్మతి కళాశాల భవనాల నిర్మాణ సముదాయం ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి ప్రైవేట్ విద్యాసంస్థ




నడుపుతున్న వాటిపై సమగ్ర విచారణ జరిపి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటం నిర్వహిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సిపిఐ పాత్ర లేని పోరాటం లేదు- విజయ రాములు



**వనపర్తి,జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదని, ఎర్రజెండాను ఎవరు అంతం చేయలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు. ఆదివారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో వనపర్తి టౌన్ మహాసభ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి కే విజయ రాములు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ ఆవిర్భవించిన వందేళ్ళలో దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పోరాడి విజయం సాధించింది అన్నారు. కష్టజీవుల పక్షాన చట్టసభల్లో బయట పోరాటాలు సాగించి అనేక చట్టాలను సాధించిందన్నారు. సిపిఐ పోరాటంతోనే భూసంస్కరణ, పేదలకు ఇండ్లు పింఛన్లు వంటి పథకాలు వచ్చాయన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని కొందరు అంటున్నారని ఎర్రజెండా శాశ్వతం అన్నారు. ప్రపంచంలో దేశంలో కష్టజీవుల శ్రమ దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది అన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలి అన్నారు. వనపర్తి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోకి వార్డుల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పోరాడితేనే పార్టీ విస్తృతం అవుతుందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు.పట్టణ కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య ప్రతినిధులు చిన్న కురుమయ్య, పృథ్వీనాదం,జయమ్మ,శిరీష, శ్రీదేవి,వెంకటమ్మ,ఎత్తం మహేష్,శాంతయ్య,విష్ణు, చందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి బీజేపీ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**కొంపల్లి, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కొంపల్లి మున్సిపాలిటిలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నేడు తన నివాసంలో నూతన పదాధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొంపల్లి పట్టణ అధ్యక్షుని బాధ్యతలో నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి అడిరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్ దుండిగల్, రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు సరితా రావు వెలుగపుని, కౌన్సిల్ సభ్యులు జనార్దన్ రెడ్డి ఆదామ, అసెంబ్లీ కోకన్వినర్ శివాజీ రాజు,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్, గిరిజన మోర్చా నాయకులు శంకర్, కొంపల్లి పట్టణ నాయకులు గోపాల్ రెడ్డి, సర్సింహ, మధురి కలిదిండి, శ్రీకాంత్ మరియు కొంపల్లి పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు గంట రాజేశంను పరామర్శించిన జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**రామడుగు, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సీపీఐ సీనియర్ నాయకుడు గంట రాజేశం అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆదివారం రామడుగులోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. గంట రాజేశం ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ, సీపీఐ పార్టీ అన్ని విధాలుగా ఆయనకు అవసరమైన చికిత్స అందించేందుకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, మచ్చ రమేష్, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంస పత్రాలు ప్రధానం



**వెల్దండ, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కరాటే బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరాటే మాస్టర్ నీరజ్ కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన 52 మంది విద్యార్థులకు బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బెల్టులు, ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించి, రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మాస్టర్ నీరజ్ కుమార్ తన సొంత ఖర్చుతో గ్రామానికి చెందిన విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే శిక్షణ అందించడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ ఎంపిటిసి రాములు, మార్షల్ ఆర్ట్స్ కరాటే గౌరవ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జోగయ్య, గండికోట రాజు, గ్రామస్తులు ఆంజనేయులు, కర్ణాకర్ రావు, రాజు చారి, కృష్ణ అశోక్, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోపాలరావుపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

**రామడుగు, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి మైత్రి ఛానల్ కొత్త జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. రెడ్డి సంఘం సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, ముదిగంటి ముకుందా రెడ్డి, సుధాకర్ రెడ్డి, కర్ర విజయసాగర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. మిత్రమండలి సభ్యులు కూడా ఈ వేడుకలో పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాన్ని డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ గ్రామస్థులు సాంప్రదాయబద్ధంగా జరిపారు. పూజా కార్యక్రమాలు, మంగళహారతులు, అమ్మవారికి నైవేద్యం సమర్పించడం వంటి విశేషాలు ఈ వేడుకలో చోటుచేసుకున్నాయి.

## గణేష్ నగర్‌లో వాసవి క్లబ్ సేవా కార్యక్రమం




**కరీంనగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ గణేష్ నగర్‌లో వాసవి క్లబ్ కాపుల్స్ కేఎన్ఆర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. అమ్మ, నాన్నల జ్ఞాపకార్థం రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధికారి సుజాత, బాల మోహన్, ఆర్.సి. రాధాకృష్ణ (వైస్ గవర్నర్), ప్రదీప్, జిల్లా వేణు, బొడ్ల శ్రవణ్, విజయలక్ష్మి, రవీందర్ చందా, సామా అశోక్, కోలి పాక శ్రీను, బండ అజయ్ పాల్గొన్నారు. అలాగే రామ్వనితా క్లబ్ అధ్యక్షుడు జిల్లా రజిత, జనరల్ సెక్రటరీ వంగల రజిత, ట్రెజరర్ యమ్సాని కౌసల్య, బొడ్ల శ్రీరాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవా భావాన్ని ప్రదర్శించారు.


## కరీంనగర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబుకు ఘన స్వాగతం

**కరీంనగర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ళ శ్రీను బాబు మొదటిసారిగా మంథని నియోజకవర్గానికి పర్యటనకు వెళ్తుండగా కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దుద్దిళ్ళ శ్రీను బాబుకు పూల హారాలు వేసి, శాలువాలతో సన్మానించి, ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి శ్రీను బాబు అనుసరిస్తున్న ప్రజానుకూల మార్గదర్శకాలు కీలకమని ప్రశంసించారు. అనంతరం శ్రీను బాబు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## వాసుదేవ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం




**కరీంనగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ టౌన్ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కోసం ఉచిత బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించారు. వాసుదేవ హాస్పిటల్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నీస్ విజేతలకు బహుమతులు ప్రధానం

**తార్నాక జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




ద వెటరన్ టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి ప్రొ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో మూడవ తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నీస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. వివిద 6 కేటగిరీలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఐఎసిసిఎస్ చైర్మెన్ నవీన్ కుమార్, అసోసియేషన్ అధ్యక్షులు దయాకర్ కుసుమ, ప్రధాన కార్యదర్శి విఠల్ భేతి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దేవేంద్రనాథ్, రంగారావు, గోపినాధ్రావు, లలిత్ మోహన్, రామారావు, సురేష్, రాజేంద్రప్రసాద్, హరికృష్ణ, పి. సురేష్ తదితరులున్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం ,జూన్15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్క యాంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లకు సంబంధించి 74 మంది లబ్దిదారులకు 32లక్షల 16వేల 500రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎంఎల్‌ఏ మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేస్తా సుగుణారెడ్డి

-పోలీసులను హెచ్చరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు
-కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కల్పించాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సుగుణరెడ్డి



**రంగారెడ్డి జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణరెడ్డి మాట్లాడుతూ... మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తే పోలీసులు అడ్డగించడంతో వాగ్వాదానికి దిగిన సుగుణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి & ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టు విక్రమార్క జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడానికి వెళ్లిన తరుణంలో.. పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడం కోసం కార్యకర్తలు నాయకులు రావడంతో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాదాపు నాలుగు గంటలు వేచి ఉన్నప్పటికీ నాయకుడిని కలిసే అవకాశం పోలీసులు ఇవ్వకపోవడంతో.. పోలీసులతో వాగ్వాదానికి దిగి మరి ప్రజా నాయకుడు అయినటువంటి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది నిత్యం ప్రజా సేవలో నిమగ్నమౌతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగించాలని. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి తెలియజేశారు

# మల్లు భట్టి విక్రమార్క కు జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ నేతల జన్మదిన శుభాకాంక్షలు...



**ఫిల్మ్ నగర్, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సాధారణ సామాజిక వర్గం నుంచి వచ్చిన మహోన్నత వ్యక్తి ప్రజా నాయకుడు రాష్ట ప్రజల అభిమానాన్ని పొందిన గొప్పనాయకుడు. ఓటమి ఎరుగని అభివృద్ధి ప్రదాత, ప్రజాసంక్షేమం కోసం ప్రజలకోసం అహర్నిశలు పాటుబడే నాయకుడు ప్రజా సేవకుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మధిర నియోజకవర్గ శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఖైరతాబాద్ నియోజకవర్గ జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాటూరి రమేష్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులతో కలిసి మల్లు భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు భవిష్యత్ లో మరెన్నో జరుపుకోవాలని. మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని. సుఖబీసంతోషాలతో.ప్రజా జీవనం కొనసాగించాలని. ఆ దేవుడు. ఆశీస్సులు. దీవెనలు. ఎల్లపుడు మీ మీద ఉండాలని మనస్సు స్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాటూరి రమేష్, బోయ సాయిలు, మచ్చల విష్ణు బోదాస్ నాగార్జున, గజ్జల ప్రభాకర్ శుభాకాంక్షలు ఉన్నారు.

# విత్తనాలు,ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

-నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం
-రైతులు విత్తనాలు కొనేముందు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలి
-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ




**అచ్చంపేట, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలో విత్తనాలు, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్టాక్ నిర్వహణ రికార్డులను, ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, సోర్స్ సర్టిఫికేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు ప్రభుత్వం ఆమోదం పొందిన షాపుల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయలో రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యాపారుల లైసెన్సులు సీజ్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే రైతులు, ప్రజలు స్థానిక పోలీసస్టేషన్‌లో, వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మాజీ ఎంపీపీ రామనాథం, దర్గా కమిటీ అధ్యక్షులు రఫీ కోఆప్షన్ ఖాదర్, పాల్గొన్నారు.

# సీటీస్కాన్ ఉన్నా ఉపయోగమేదీ..?

**యాదాద్రి,జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భువనగిరి జిల్లా ఆస్పత్రికి మంజూరైన సీటీ స్కాన్ నిరుపయోగంగా మారింది. దీంతో సీటీ స్కాన్ తప్పనిసరి అయిన బాధితులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు జిల్లా ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన సమయంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు ఆమె అప్పటికప్పుడే సీటీ స్కాన్ యూనిట్‌ను మంజూరు చేశారు. సుమారు నాలుగు నెలల క్రితం సీటీ స్కాన్ యూనిట్ టీహబ్‌కు చేరింది. కానీ పలు కారణాలతో నేటికీ రూ.కోట్ల విలువైన ఆ యంత్రాన్ని గదికే పరిమితం చేశారు.

**– హైటెన్షన్ పవర్, టెక్నీషియన్ల కొరత**



ప్రస్తుతం ఉన్న విద్యుత్ సామర్థ్యంతో సీటీ స్కాన్ యూనిట్ నిర్వహణ సాధ్యం కాదు. హైటెన్షన్ పవర్ కనెక్షన్ ఉంటేనే స్కాన్ యూనిట్ పనిచేస్తుంది. ఈ మేరకు హైటెన్షన్ పవర్ కనెక్షన్ కోసం వైద్యాధికారులు చేసిన దరఖాస్తుతో ట్రాన్స్‌కో సుమారు రూ.11లక్షల అంచనాతో ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిసింది. కానీ నెలలు గడుస్తున్నా చలానా చెల్లించకపోవడంతో నేటికీ కనెక్షన్ ఇవ్వలేదు. అలాగే సిటీ స్కాన్ నిర్వహణకు రేడియాలజిస్ట్ అందుబాటులో ఉన్నప్పటికీ అవసరమైన నలుగురు టెక్నీషియన్ల నియామకం కోసం ఆసుపత్రి అధికారులు వైద్య ఆరోగ్య శాఖకు పంపిన ప్రతిపాదనలకు నేటికీ మోక్షం లభించలేదు

**– నిరుపయోగంగా యూనిట్**

రోడ్డు ప్రమాదాల్లో తలకు, శరీరానికి అయిన అంతర్గత గాయాలు, ఇంటర్నల్ బ్లీడింగ్, గుండె పని తీరు, క్యాన్సర్, తదితర లోపాలు, గాయాల తీవ్రతను గుర్తించేందుకు సీటీ స్కాన్ తప్పనిసరి. కానీ టీహబ్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన సీటీ స్కాన్ యూనిట్ నెలల తరబడిగా నిరుపయోగంగా ఉంటుండడంతో బాధితులు ప్రైవేట్ సెంటర్లను ఆశ్రయిస్తూ ఫీజుల రూపంలో జేబులు గుల్ల చేసుకుంటున్నారు. హైటెన్షన్ పవర్ కనెక్షన్ లేకపోవడం, టెక్నీషియన్ల నియామకాలు చేపట్టకపోవడమే సీటీ స్కాన్ నిరుపయోగంగా ఉంటడానికి ప్రధాన కారణాలని తెలుస్తోంది. రూ.కోట్ల విలువైన సీటీ స్కాన్ నిరుపయోగంగా ఉండటంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించాలి..

-ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి...
-పెండింగ్ బిల్లులు, డి.ఎ.లను విడుదల చేయాలి...
-టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్...




**హైదరాబాద్,జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యాలయ హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి రాష్ట్ర కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టినారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, యం. లక్ష్మయ్య యాదవ్, బి.రాజు, రాష్ట్ర కార్యదర్శులు రావుల రమేష్, ఎస్.విజయ్, ఎస్.కవిత, దామెర రాజయ్యలు పాల్గొన్నారు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి లు మాట్లాడుతూ విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలలో 60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనలు ప్రాథమిక పాఠశాలల మూసివేతకు దారితీస్తాయని అన్నారు. 50 మంది విద్యార్థులున్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు 5 గురు ఉపాధ్యాయులు ఉండేలా నిబంధనలు సవరించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో అన్ని సబ్జెక్టుల టీచర్లకు పనిభారం సమానంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను రూపొందించి పాఠశాల విద్యారంగంలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యయులకు ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేసి వెంటనే ప్రక్రియను ప్రారంభించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నింటికి ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక తరగతులకు అనుసంధానం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాబినేట్ నిర్ణయాలు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తీవ్రమైన ఆవేదనను కల్గించాయని, ఒకవైపు ఆర్థికపరమైన సమస్యల పట్ల సరైన నిర్ణయాలు ప్రకటించక మరోవైపు ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి ఎలాంటి నిర్ణయాలు ప్రకటించకపోవడం సరింట్నునది కాదని అన్నారు. పెండిరగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల ఆర్థిక బిల్లులను, వెంటనే విడుదల చేయాలని, పెండిరగ్‌లో ఉన్న డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి నివేదికను బహిర్గతపరిచి వెంటనే అమలు చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్, కెజిబివి, ఎయిడెడ్ టీచర్ల, ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, 317 జి.ఓ. అమలు ద్వారా స్థానికత కోల్పోయి నష్టపోయిన టీచర్లకు స్థానికత ఆధారంగా బదిలీ చేయాలని, 01%-09-%2004 కంటే ముందు నోటిఫికేషన్ జారీ చేసి, ప్రభుత్వ సాంకేతిక కారణాల వల్ల ఆ తర్వాత నియామకాలు పొందిన 2003 డి.ఎస్.సి. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని, విద్యాశాఖలో విలీనం చేయాలని, విద్యారంగంలో కొనసాగుతున్న కాంట్రాక్టు వ్యవస్థను రద్దు పరిచి, కెజిబివి మరియు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయిలను రెగ్యులరైజ్ చేయాలని, 2008 డి.ఎస్.సి. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనాన్ని ఇవ్వాలనిచకినాల అనిల్ కుమార్, అధ్యక్షులు, నన్నెబోయిన తిరుపతి, ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# సేంద్రియ - ప్రకృతి వ్యవసాయానికి జాతీయ స్థాయిలో ప్రోత్సాహం ఇవ్వాలి.


### ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ తరఫున కేంద్ర మంత్రికి వినతిపత్రం



**హైదరాబాద్, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సమాజ ఆరోగ్యం, భూమి సారత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం అత్యవసరంగా సేంద్రియ - ప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో, కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్.సీ.హెచ్. రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు ఆదివారం నాడు కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జయంత్ సింగ్ ని హైదరాబాదు లోని కవాడిగూడలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి రసాయన వ్యవసాయ విధానాల వలన భూమి సారత తీరిపోతోంది. పంటల పోషక విలువలు తగ్గిపోతున్నాయి. మానవ ఆరోగ్య ప్రమాణాలు తీవ్రమైన ప్రభావానికి లోనవుతున్నాయి. భవిష్యత్ తరాలకు భూమి మీద జీవించడానికి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని గంభీరంగా తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన తర్వాత వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ఒక చిన్న స్థాయిలో అయినా సేంద్రియ - ప్రకృతి వ్యవసాయ భాగస్వామిగా మార్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి. గ్రామీణ, పట్టణ, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సబ్సిడీలు, ఉచిత బీజాలు, ప్రకృతి ఎరువుల తయారీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ప్రస్తావించాము. అలాగే వారు పేఏమిటంటే ముఖ్యాంశాలు ఏమిటంటే ప్రతి కుటుంబానికి ఒక తోట ఒక కుటుంబం ఒక ఆర్గానిక్ ప్లాట్ కాన్సెప్ట్ ను అభివృద్ధి చేయాలి. కేంద్ర ప్రభుత్వం సేంద్రియ-ప్రకృతి మిషన్‌ను శాతం 100 రాయితీతో ముందుకు నడిపించాలి. ఈ విధానం వల్ల భూమి రక్షణ, జల వనరుల పరిరక్షణ, ఆహార నాణ్యత పెంపు, ఆర్థిక స్వావలంబన సాధ్యపడుతుంది. యువతకు ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు, స్టార్ట్ అప్స్ ద్వారా సామాజిక వ్యవసాయ శిక్షణ కల్పించాలి. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలో రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ శాఖ కార్యాలయాన్ని కేంద్ర మంత్రి శ్రీ జయంత్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు పర్యావరణవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వీరి వినతికి కేంద్ర మంత్రి జయంత్ సింగ్ సానుకూలంగా స్పందించి, సంబంధిత మంత్రిత్వ శాఖలతో చర్చించి కేంద్ర వ్యవసాయ మంత్రికి అంశాన్ని వివరంగా తెలియజేస్తానని హామీ ఇచ్చినట్టు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. ఈ వినతిపత్రం సారాంశం ఏమిటంటే దేశ భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే, ప్రకృతి ఆధారిత వ్యవసాయం మార్గమే శాశ్వత పరిష్కారంగా ఉంటుందని, ప్రతి కుటుంబాన్ని భాగస్వామిగా చేయడమే మార్గమని కేంద్రానికి సూత్రవాక్యంగా వినతి చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజు ఉగ్రదాడులు



**హైదరాబాద్ జూన్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కాంగ్రెస్ పాలనలో ఉగ్రవాదుల దాడులను అరికట్టడంలో విఫలమైయ్యారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మోడీ పాలనలో ఉగ్రదాడులు జరిగితే..దీటైన సమాధానం ఇచ్చామన్నారు. ఉరి పై దాడి చేస్తే సర్జికల్ దాడి చేశామని, పుల్వామా ఎటాక్‌కు ప్రతీకారంగా వైమానిక దాడిచేశామని, పహల్గాం మారణోమంతో..ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్ లోని ఉగ్రవాదలను అంతంచేశామని అమిత్ షా గుర్తు చేశారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో కొత్తగా ఎంపికైన 60,000 మందికి పైగా పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. రక్తపాతం సృష్టించడం భారత్ ఉద్దేశ్యంకాదు..ఇండియాపై దాడి చేయడానికి ధైర్యం చేస్తే..ఖచ్చితంగా వారికి తగిన గుణపారం చెపుతామని కేంద్ర హోంమంత్రి అన్నారు. 2014కి ముందు కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ ఉగ్రవాద దాడులు జరిగాయని ఆయన ఆరోపించారు.


# ఇందిరమ్మ ఇల్లు పూజా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని 20,21 వార్డు ఇందిరా నగర్ కాలనీలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొని భూమి పూజ చేసి,టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన.. ప్రతి పేద వాడికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా అందించే ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఇందిరా నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో గంజాయి రాయుళ్ల స్వైరవిహారం

### భయాందోళనలో టీచర్లు, విద్యార్థులు



**హైదరాబాద్,జూన్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు. జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకపోతే ఇక సుదూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి రాయుళ్లు ప్రభుత్వ పాఠశాలలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ ఎక్కడ కూడా సత్ఫలితాలు వచ్చిన సందర్భాలు కనిపిస్తలేవు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండ, చెరువుల సమీపంలోనూ గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారని కాలనీవాసుల నుంచి సైతం పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా గంజాయి రాయుళ్లను నియంత్రించడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులకు స్పందించి గంజాయి రాయుళ్లపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.

**- పాఠశాలలో ఫర్నిచర్ ధ్వంసం**

జిల్లెల్లగూడ చల్లాలింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంజాయి రాయుళ్లు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. లైట్లు, సీసీ కెమెరాలు, పైపులు ధ్వంసం చేశారు. రెండు లక్షల వరకు నష్టం జరిగింది. మళ్లీ రూ. 1,50,000 పెట్టి అన్ని రిపేర్ చేయించాం. మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశాం. ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కల్పించాలి. సాయంత్రం అయిందంటే గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారు అని ఎంఈవో పేర్కొన్నారు.

# ఢిల్లీలో కరోనా విలయం..

### మహమ్మారితో ఒకే రోజు ముగ్గురు మృతి..!



**ఢిల్లీ- జూన్ 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విస్తరిస్తున్నది. ఢిల్లీలోనూ కరోనా విధ్వంసం కొనసాగుతున్నది. తొలిసారిగా దేశ రాజధానిలో కరోనా వైరస్‌తో ఒకే రోజులో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు ఢిల్లీలో కరోనా కారణంగా 11 మంది మరణించారు. ఢిల్లీలో మరణించిన ముగ్గురిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. 57 ఏళ్ల మహిళకు డయాబెటిస్, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నాయి. మరో వ్యక్తికి సైతం ఇవే సమస్యలున్నట్లుగా గుర్తించారు. అలాగే, 83 ఏళ్ల మహిళకు డయాబెటిస్, హై బీపీ, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నాయి. అయితే, యాక్టివ్ కరోనా రోజుల్లో తగ్గుదల కనిపించింది. శనివారం యాక్టివ్ రోగుల సంఖ్య 672కి తగ్గింది. జనవరి నుంచి ఇప్పటి వరకు ఢిల్లీలో కొవిడ్‌తో 11 మంది ప్రాణాలు కోల్పోయరు.ముగ్గురి మరణానికి కొవిడ్ మాత్రమే కారణం కాదని.. వారికి ఉన్న దీర్ఘకాలిక వ్యాధులు సైతం కారణమని వైద్యులు తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వివరాల ప్రకారం.. 24గంటల్లో 212 మందికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో ఢిల్లీ రెండోస్థానంలో ఉన్నది. కొవిడ్ కేసులకు కొత్త వేరియంట్ కారణమని భావిస్తున్నారు. అయితే, వాటితో అంతగా ప్రమాదమేమీ లేదని.. గతంలో వేరియంట్ల తరహాలో ప్రాణాంతకం కావని పేర్కొన్నారు. అయితే, వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. తేలికపాటి లక్షణాలు కనిపించినా.. ఆ తర్వాత తీవ్రమైన శ్వాసకోశ సమస్యల వరకు పెరగవచ్చని పేర్కొంటున్నారు. కరోనా సాధారణ లక్షణాలో చలిగా ఉండడం, పొడిదగ్గు, గొంతునొప్పి, ఒంటినొప్పులు, అలసట, వాసన, ఉచి చూసే సామర్థ్యం తగ్గిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. అయితే, కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన పని లేదని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, జలుబుతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతున్న రోగులు వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకొని.. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



## ఇవానాకు క్యూ కడుతున్న ఆఫర్లు

**జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా.. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది.శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయిఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ ‘పొట్టి’ అని ఏడిపించేవారు అని తెలిపింది.వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో ‘హ్యాపీడేస్’ అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్.ఇక ఈ చిన్నదనికి ఇప్పుడు వరుసగా అవకాశాలు అందుకుంటుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది తన ఫొటోలతో ఆకట్టుకుంటుంది.



## పభాస్ ‘రాజాసాబ్’ టీజర్ టైం ఫిక్స్..
## ప్రీ టీజర్ చూశారా.!

**జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ . మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ 16న టీజర్ విడుదల చేయనున్నారు మేకర్స్. తాజాగా దీనికి సంబంధించి మరో అప్‌డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 10.52 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ప్రీ టీజర్ ప్రోమోను పంచుకుంది.

## ముంబై లోకల్ ట్రైన్‌లో నటీ
## మాళవికాకు చేదు అనుభవం..
### స్పందించిన ముంబై పోలీసులు

**జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తంగలాన్, మాస్టర్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది నటి మాళవిక మోహనన్. అయితే ఈ నటి తనకు ముంబై లోకల్ ట్రైన్‌లో ఎదురైన ఒక చేదు అనుభవం గురించి తాజాగా పంచుకోగా.. దీనిపై స్పందించారు ముంబై పోలీసులు.మాళవికా మోహనన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కాలేజ్ డేస్‌లో రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ముంబై లోకల్ ట్రైన్‌లో తన స్నేహితురాళ్లతో కలిసి ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగిందని వివరించారు. మేము కూర్చున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ దాదాపు ఖాళీగా ఉందని, అప్పుడు ఒక వ్యక్తి కిటికీ గ్రిల్‌కు దగ్గరగా వచ్చి, ఏక్ చుమ్మా దేగి క్యా? (ఒక ముద్దు ఇస్తావా?) అని అసభ్యంగా అడిగాడని మళావిక తెలిపారు. ఆ సమయంలో తాము ముగ్గురం పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయామని, ఏం చేయాలో తెలియక భయంతో వణికిపోయామని ఆమె పేర్కొన్నారు. సుమారు 10 నిమిషాల తర్వాత తదుపరి స్టేషన్ రావడంతో ప్రయాణికులు కంపార్ట్‌మెంట్‌లోకి రావడంతో తాము ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు. అయితే ఈ సంఘటనపై ముంబై పోలీసులు తమ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ద్వారా స్పందించారు. డియర్ మాళవిక గారు.. “మీరు మీ అనుభవాన్ని పంచుకోవడం, నగరంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేయడం మేము చూశాం. ఇలాంటి అనుభవాలు షాకింగ్‌గా ఉండటమే కాకుండా దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తాయని మేము అర్థం చేసుకోగలం. కాబట్టి, పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా, నగరంలో ఏ ప్రదేశంలోనైనా మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే, దయచేసి 112/100 నంబర్‌లకు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా సహాయం అందిస్తాము. ఫిర్యాదు చేయకపోవడం వల్ల నేరస్థులు మరింత ధైర్యం పొందుతారు అని పోలీసులు తెలిపారు. ముంబై నగరం మహిళలకు ఎప్పుడూ సురక్షితమైనది, దానిని మరింత మెరుగుపరచడానికి మేము ఎటువంటి ప్రయత్నం వదిలిపెట్టము. ఒకసారి ఫిర్యాదు చేస్తే, నేరస్థుడిని చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షిస్తామంటూ ముంబై పోలీసు విభాగం తెలిపింది.






## ఏ మాయ చేశావే’ రీ-రిలీజ్..
## థియేటర్లలోకి రొమాంటిక్ క్లాసిక్!

**జూన్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
టాలీవుడ్ నటులు నాగ చైతన్య, సమంత జంటగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ‘ఏ మాయ చేశావే. 2010లో విడుదలైన ఈ చిత్రం యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. నాగ చైతన్యకు లవర్ బాయ్ ఇమేజ్‌ని తీసుకొచ్చింది. అలాగే సమంతను హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం చేసింది. ఏ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం, పాటలు ఇప్పటికీ యువతకు ఇష్టమైన ప్లేలిస్ట్‌లో ఉన్నాయి. ఈ సినిమా నాటికీ నేటికీ ఒక క్లాసిక్ రొమాంటిక్ చిత్రంగా నిలిచిపోయింది. అయితే ఈ సినిమా వచ్చి 15 ఏండ్లు అవుతున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను జూలై 18న రీ-రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. సినిమా చిత్రీకరణ సమయంలోనే చైతన్య, సమంతల మధ్య ప్రేమ చిగురించింది. ఆ తర్వాత వారు వివాహం చేసుకుని, కొన్ని సంవత్సరాల తర్వాత విడిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా రీ-రిలీజ్ అవుతుండటంతో, వారిద్దరూ ప్రమోషన్లలో పాల్గొంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.